# దేవుడు మన రహస్యములకు తీర్పు తీర్చును

## God Will Judge Our Secrets

**పాఠ్యోద్దేశము :** మానవ స్వభావము దేవుని సేవించడంకోసం మరియు ఆయన మార్గములో క్రియలు చేయటం కోసమేనని చూపించుట.

**లేఖనము :** రోమా 2:12-16

**పదనిర్వచనములు :**

మనస్సాక్షి - (గ్రీకు, సునైడెసిస్ - suneidesis) తనకు తానుగా తెలుసుకొను.

ఆలోచనలు - (లాగిస్ మొస్ - logismos) లెక్కించుట, గణించుట.

సహజ్ఞానము - (ఫసిస్ - phasis) స్వభావము.

రహస్యములు - (కృప్టొస్ - kruptos) దాచబడిన, మరుగుచేయబడిన.

## పాఠము

గారడీ చేయువారు చేసే పని ఒకటి ఉంది. అదేమిటంటే ప్రేక్షకులలో ఒకరి ఆలోచనను వెల్లడి చేయుట చేత గారడీ చేయు వ్యక్తి వారిని అలరిస్తాడు. ఇది వివిధ రకములుగా జరుగుతుంది, అందరికి సంతోషము కలుగునట్లుగా రహస్యమును తెలుసుకొనుటకు అతడు ఏదో ఒకటి చేయును. అతని గారడీ వెనుక ఉన్న రహస్యమును మనము పట్టించుకోము కాని అతని శక్తిలో ఏదో ఒక తంత్రము (ట్రిక్) ఉపయోగించబడుతుందని భావిస్తాము. బైబిలు సెలవిస్తోంది, తండ్రియైన దేవుడు మన ఆలోచనలను ఎరుగుటకు శక్తి కలిగినవాడు. ఆయన గారడీ చేసే వ్యక్తి వలె "చేయి చాటున" చేసేవాడు కాడు, కాని వాస్తవముగా ఆయన అట్టి శక్తిని కలిగియున్నాడు (యోహాను 2:23, 24; రోమా 2:29).

తీర్పు దినము అని పిలవబడుచున్న దినమొకటి రాబోవుచున్నది. ఆ దినమున ఇతరుల నుండి రహస్యములుగా మనము దాచిన విషయములను గూర్చి దేవుడు తీర్పు తీరుస్తాడు (1 కొరింథీ. 4:4). దేవుడు ఈ తీర్పును యేసుక్రీస్తు ద్వారా జరిగించును (రోమా 2:3; యోహాను 5:22). అందుకే, మనము చేయబోవు వాటి కొరకై మనము దాచిన ఆలోచనలను మరియు ఉద్దేశములను తప్పక పరిశోధింపవలెను. అనేక కారణములను బట్టి ఇతరులకు విషయములను దాయుటకు మనము ఒక ధోరణి కలిగియున్నాము. కొంతమంది ప్రజలు తమకు తామే విషయములను మరుగుచేసుకొనే చాలా చెడ్డ అలవాటును కలిగియున్నారు (1 తిమోతి 5:24,25; 2 కొరింథీ. 13:5). అన్ని సమయముల యందు మరియు అన్ని సందర్భములలో వారు దాచబడిన నీడలో ఉండుటకు ఇష్టపడుదురు. ఒకవేళ ఇతరులు ఎవరైనా అనుకోకుండా గాని ఉద్దేశపూర్వకముగా గాని వారి నీడను వెల్లడి చేసినట్లయితే వారికి హానిచేయ తలపెట్టుదురు. యేసు భూమి మీదనున్నప్పుడు యూదా నాయకులలో ఉన్న చెడును వెల్లడి చేసియున్నాడు. కాబట్టి ఆయనను చంపుటకు వారు రోమీయులను ప్రేరేపించెను (లూకా 11:37-54).

మన పాపాల్ని దాయడానికి కారణమేమిటంటే, మనలను గూర్చి మనం మంచివారమని - పరిపూర్ణమైనవారమని తలంచడానికి ఇష్టపడతాము. మనం తలంచేది గాని లేదా మనం చేసేది గాని ఒకవేళ ఇతరులకైనా లేదా మనకైనా ఆమోద యోగ్యంగా ఉండదని మనకు తెలిసినప్పుడు, రహస్యముగా దాచుటకు ప్రయత్నిస్తాము. ఇప్పుడు గాని తీర్పు దినమున గాని ఇతరులు మనలను గూర్చి ఏమి తలంచునో అనునది ముఖ్యం కాదని క్రైస్తవులు గుర్తిస్తారు. కాని మనలను గూర్చి ఆ దినమున యేసు ఏమి ఆలోచించునో అనునదే ముఖ్యము. కాబట్టి మనము చేయునది మరియు ఆలోచించునది ప్రతి ఒక్కరూ చూస్తున్నారనే దృక్పథముతో మనము జీవిస్తాము. తండ్రియైన దేవుడు ఏవిధము చేతనైనను సమస్తమును చూడగలడు, కనుక చెడు రహస్యములను దాయడం దేనికి?

"మనలో కొంతమంది తమకు తామే కొన్ని విషయాలను మరుగుచేసుకొనే చెడ్డ అలవాటు ఉన్నది" అను మాటలను చర్చించుకుందాము. సాధారణంగా ప్రజలు తమకు తామే అబద్ధము చెప్పుకుంటారు అనేది వాస్తవము. అంటే మనం నిందింపబడవలసిన సమయములో, మనం కారణాలను తయారు చేసి ఇతరులను నిందిస్తాము. ఇది చాలా ప్రమాదము ఎందుకంటే మనల్ని మనము నిజముగా అర్థం చేసుకోలేని స్థితికి చేరుకొనే పరిస్థితి. ఒకవేళ మనల్ని మనము మరియు ఇతరులను మనము మంచి వారమని ఒప్పింపచేసినను, దేవుడు మన రహస్యములను ఎరిగియున్నాడు అని జ్ఞాపకం ఉంచుకొని మనము యదార్థమైన వారముగా ఉండవలెను.

మనము మనతోను మరియు ఇతరులతోను మరింత యదార్థముగా ఉండుటకు మనము ఏమి చేయగలము? బహుశ మనల్ని మనము చక్కగా అర్థం చేసుకొనవలసిన అవసరత ఉన్నది. మనము ఎలా సృజించబడితిమి? మన నుండి ఆశించబడుచున్నది ఏమిటి? మనము ఎందుకు సృజించబడితిమి? ఈ పాఠముల వరుసలో రెండవ భాగమునందు ఇప్పటికే ఈ ప్రశ్నలలో కొన్నిటికి జవాబులు ఇవ్వబడెను.

మనమెప్పుడైతే దేవుడు సృష్టికర్త అనే దైవ సత్యాన్ని స్వీకరించి ఆయన స్వభావమును గూర్చిన సత్యాన్ని స్వీకరించామో, అప్పుడే దేవుడు పరిపాలకునిగా మరియు ఆయన ఒక వ్యక్తిగా ఉన్నాడని మనము తెలుసుకొనుచున్నాము. బైబిలు గ్రంథము దైవికమైనది అను సత్యాన్ని మనం స్వీకరిస్తే, మనం దేవుని స్వరూపములో ఎలా సృజించబడితిమో అనే సంగతిని బైబిలు

నుండి నేర్చుకుంటాము. అలాగే నిత్యము ఆయన బిడ్డలవలె మనము ఆయనతో జీవించుట దేవుని ఉద్దేశమని కూడా నేర్చు కుంటాము. దయచేసి రోమా 8:18-25ను చదువుము.

ఇప్పుడు మన పాఠ్య భాగమునకు సంబంధించిన వాక్య భాగమును పరిశీలించి మనలను గూర్చిన మరిన్ని విషయములను నేర్చుకొందాము. మోషే ద్వారా దేవుని నుండి ధర్మశాస్త్రము యూదులకు ఇవ్వబడెను. మొదటి రెండు ఆజ్ఞలు, దేవునిగూర్చి మరియు మానవునిగూర్చి ఎలా భావించాలో చెప్పుచున్నవి. అందుకే దీనిని గూర్చి ఇలా చెప్పబడెను, "ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవి" (మత్తయి 22:37,40) మనము ఎలా భావిస్తామో అనునదే మన అలవాట్లకు ఆధారమైయున్నది. పదిలో మిగతా ఎనిమిది ఆజ్ఞలు యూదులెలా ఉండాలని దేవుడు కోరుకొంటున్నాడో దానిని గూర్చి వారికి చెప్పబడినవి.

యూదులు ధర్మశాస్త్రమును పాటించినపుడు వారు తమతోను మరియు ఇతరులతోను చక్కగా ప్రవర్తించిరి. ధర్మశాస్త్రమునందు దేవుని నీతి బయలుపరచ బడెను. మరియు యూదులు ధర్మశాస్త్రమును చదివినప్పుడు వారు దేవుని నీతిని తెలుసుకొంటిరి. ఎందుకంటే అది వ్రాయబడుట వారు విశదముగా చూచిరి. వారు దేవుని నీతిని విశ్వాసము చేత కనుగొనవలసియుండెను-అయితే కొంతమంది ఆ విధముగా చేసిరి, చాలామంది చేయకపోయిరి. రోమా 9:30-33 చూడుము.

అన్యుని గూర్చి ఒక ఆశ్చర్యకరమైన సంగతిని బైబిలు వెల్లడి చేయుచున్నది. దయచేసి జాగ్రత్తగా రోమా 2:14, 15ను చదివి, అభ్యసించుము. అన్యులకు ధర్మశాస్త్రము లేదు, కాని దేవుడు వారిని ఏమి చేయమని కోరెనో వారు తెలుసుకొనిరి మరియు కొంతమంది ఆలాగున చేసిరి. వారు దీనిని ఎలా చేయగలిగిరి? వారు తంత్రమునుపయోగించే ఒక గారడీ వ్యక్తిని కలిగి దేవుని చిత్తము ఏమిటో తెలుసు కొనగలిగెనా? లేదు, ఇది దేవుడు మానవాళికి ఇచ్చిన శక్తి. మనము దీనిని పిల్లలలో చూడగలము. "ధర్మశాస్త్రము యొక్క విషయము"లను తెలుసుకొనుటకు వారు శక్తిని సహజముగానే కలిగియున్నట్లుగా తెలుస్తుంది. ఆట స్థలములో మంచి చెడులను గూర్చి పిల్లలు మాట్లాడే మాటలను వినుము.

"ధర్మశాస్త్రము యొక్క విషయములు" అనునవి దేవుని చిత్తము. అది ఆయన పనిచేయు మార్గమైయున్నది. దేవుని నీతియే ఆయన చిత్తము మరియు ఆయన కార్యములు చేయుటకు మార్గమునైయున్నది. మనము కూడా, అన్యులవలె మనకు ఎవరూ చెప్పకపోయిననూ దేవుని గూర్చి ఏదో కొంత తెలుసుకొనుటకు శక్తితోనే జన్మించితిమి. దేవుని నీతికి సంబంధించి మన యొక్క మనస్సాక్షి మరియు ఆలోచనలు ఒక పర్యవేక్షకుని వలె పనిచేస్తాయి. దేవుడు చేయు విధానములో మన జీవితములు ఉండినప్పుడు, మన మనస్సాక్షి చెప్పుంది "సరే, కానివ్వు." అలాగే, మనం దేవుని నీతికి విరుద్ధంగా నడిచినప్పుడు మన మనస్సాక్షి "ఆగు, ఇక చాలు!" అని చెప్తుంది.

మానవాళి యొక్క సంస్కృతి మూలముగా పిల్లలు మంచి, చెడు అను వాటిని తెలుసు కొనుచున్నారు. వారు పాపములో జన్మించలేదు.

ఒక ఆసుపత్రి యొక్క ఆపరేషన్ గదిలో డోలనా పరికరము (oscilloscope) ఉంటుంది. దీనిని ఆపరేషన్ జరుగుచున్న సమయములో గుండె యొక్క వేగమును పర్యవేక్షించుటకు వాడుదురు. అది అక్కడున్న సిబ్బందికి గుండె సరిగా పనిచేయు చున్నదను సంకేతమునిచ్చును. కొంత వరకు ఈ విధముగానే దేవుని నీతిని మన మనస్సాక్షి పర్యవేక్షించును. మనస్సాక్షిలో నుండి వచ్చు సంకేతములను బట్టి మన ఆలోచనలు క్రియ జరిగిస్తాయి. దేవుని నీతి ప్రకారం ఒకవేళ మనం చేసినది ఏదైనా ఒక చర్య చెడ్డదైతే, అప్పుడు మన ఆలోచనలు మనపై తప్పును మోపుతాయి. మన ఆలోచనలు మనపై తప్పు మోపినప్పుడు మన పర్యవేక్షణ పరికరము చెప్పుంది ఏమిటంటే దేవుని నీతితో మన క్రియలు సరితూగలేదు. అప్పుడు మనము అపరాధము చేసినవారముగా భావిస్తాము. ఒకవేళ ఏదైనా ఒక చర్య మంచిదైతే, అప్పుడు మన ఆలోచనలు మనకు బలము చేకూరుస్తాయి. మరియు మన జీవితాలను గూర్చి మనము మంచిగా భావిస్తాము. మనము పాపులమైయున్నామా లేదా మంచి చేస్తున్నామా అనేది మనకు తెలుసు (1 యోహాను 3:10).

మన పర్యవేక్షణా పరికరమైన మనస్సాక్షి, దానితోపాటు మంచిచెడుల తెలివి మన జ్ఞాపకములో ఉంచబడ్డాయి. బాల్యము మొదలుకొని జీవితకాలమంతయు కొన్ని సంగతులను మన మంచిచెడుల జాబితాకు చేర్చుచూ ఉంటాము. అదంతయు సరియైనదిగా ఉండకపోవచ్చు; అయిననూ, మనము సరియైనదని నమ్ముదాని ప్రకారము మనకు మరియు ఇతరులకు తీర్పు తీరుస్తాము (1 కొరింథీ. 8:2). మంచి చెడులను గూర్చి మన స్వంత జాబితాను మనము వృద్ధి చేసుకొన్నప్పటికిని, మానవాళికి స్వభావసిద్ధముగా ఏది మంచిది అనుదానికి సంబంధించిన అవగాహన ఉన్నది. అంటే మనలోనే దేవుడు దీనిని సృష్టించాడు. ఈ స్వభావసిద్ధమైన సామర్థ్యము పిల్లలలో తేటగా కనబడును. తీర్పు తీర్చు విషయంలో వారు చాలా నీతిమంతులు, ప్రత్యేకముగా ఇతరుల విషయములో. ఒకవేళ ఒక నేరస్థుని వద్ద నుండి మరొక నేరస్థుడు దొంగిలిస్తే అతడు నేరస్థుడైనప్పటికిని దేవుని నీతియందు తన నమ్మకమును వ్యక్తపరచును.

ఈ విధముగానే అన్యులు వారి మనస్సాక్షి మరియు ఆలోచనలను బట్టి ధర్మశాస్త్రపు నీతివిధులను చక్కగా పాటించిరి (రోమా 2:26). వారు ధర్మశాస్త్రము యొక్క నీతి విధులను పాటించని సమయంలో మాత్రం వారు క్షమాపణ లేని వారుగా ఉన్నారు. ఆదాము హవ్వలు దేవుని నిబంధనను అతిక్రమించినందున మానవాళి మంచిచెడుల తెలివిని పొందెను. వారు విషయములను బాగుగా ఎరిగిన వారుగా మారిరి. పరిపక్వత కలిగిన ప్రజలముగా దేవుని చిత్తానుసారముగా మంచి చెడులను గూర్చి జాగ్రత్తను కలిగియుండవలెను (రోమా 16:19; హెబ్రీ. 5:14).

దేవుని నీతి ఇప్పుడు స్పష్టముగా యేసుక్రీస్తు నందు బయలుపరచబడెను (రోమా3:21). చాలా మందికి ఇది తెలియదు. కాని వారి పర్యవేక్షణ పరికరము (మనస్సాక్షి) ధర్మశాస్త్ర నిర్వాహకత్వ సమయంలో అన్యుల కొరకు పనిచేసినట్లుగానే వీరికిని పనిచేయుచున్నది. వారు గనుక ఇది గమనించినట్లయితే అది దేవుడ్ని వెదుకుటకు వారిని నడిపిస్తుంది. సందేహం లేకుండా ఆయన వారిని సువార్తతో పిలుచును. క్రైస్తవులముగా, మన పర్యవేక్షణ పరికరమునకు (మనస్సాక్షి మరియు ఆలోచనలు) చేర్చబడిన రెండు ఆధిక్యతలు ఉన్నాయి. క్రీస్తులో బయలుపరచబడిన దేవుని నీతి మనకు ఉన్నది. మనం దీనిని బైబిలులో చదువుతాము. మన విశ్వాసముతో సాక్ష్యమిచ్చుటకై దేవుని వాక్యములో మనము పరిశుద్ధాత్మను కూడా కలిగియున్నాము (రోమా 8:16). మనము ఇప్పుడు అద్భుతమైన పర్యవేక్షణ పరికరమును కలిగి యున్నాము. అయితే కావచ్చు, కాని దేవుని నీతిని బట్టి మన జీవితములను జీవించుటకు మనకు మరింత బాధ్యతను పెంచుతుంది. పాపము పట్ల మన యొక్క మనస్సాక్షి సూక్ష్మగ్రాహియైయున్నది (sensitive).

మనము దేవుని నుండి దేనిని రహస్యముగా దాచలేము. మననుండి మనము దేనినైనా రహస్యముగా దాయవలెనంటే మన హృదయములను కఠినపరచుకోవలసి వస్తుంది. ఒక్క చెడ్డ కార్యమునైనను రహస్యముగా దాయుటకు మనము ప్రయత్నము చేయకూడదు. మన జీవితములలో పాపము అని మనకు తెలిసిన వాటి విషయ ములన్నిటి నిమిత్తమై క్రైస్తవులుగా మనము తప్పక ఒప్పుకొని పశ్చాత్తాపపడవలెను. మనలను క్షమించమని మనము తప్పక దేవుడ్ని అడగవలెను మరియు ఆయన మనలను తప్పక క్షమిస్తాడు (1 యోహాను 1:5-10).

## చర్చకోసం ప్రశ్నలు

1. ఇతరుల యొక్క రహస్య ఆలోచనలను తెలుసుకొనగల శక్తిని కలిగియున్నదెవరు?
2. రహస్యములన్నియు ఎప్పుడు బయలుపరచబడును?
3. మనము చేయు చెడు క్రియలను ఇతరుల నుండి దాచుటకు మనము ఎందుకు ప్రయత్నిస్తాము?
4. ప్రజలు తమనుండి తామే విషయములను దాచుకొనుటకు ప్రయత్నించునా? ఎందుకు లేదా ఎందుకు కాదు?
5. మన జీవితములను జీవించుటకు చక్కని మార్గము ఏది?
6. మనల్ని మనము చక్కగా అర్థంచేసుకొనుటకు మన గురించి మనము అడుగవలసిన ప్రశ్నలు ఏమిటి?
7. ధర్మశాస్త్రము లేకుండా ధర్మశాస్త్రపు నీతిని అన్యులు ఎలా నెరవేర్చారు?
8. మానవుని యొక్క పర్యవేక్షణ పరికరము ఎలా పనిచేస్తుందో వివరించుము.
9. దేవుని నీతిని గూర్చి తెలుసుకొనుటకు ప్రజలు స్వభావసిద్ధమైన సామర్థ్యమును కలిగియున్నారని చూపించు ఆధారము ఏమిటి?
10. మన పర్యవేక్షణ పరికరమునకు చేర్చబడిన ఆధిక్యతలనుబట్టి క్రైస్తవులుగా మనము ఆనందించునవి ఏమిటి?